కేసీఆర్‌కు జన్మదిన నీరాజనం

- పండుగలా మాజీ సీఎం కేసీఆర్ పుట్టిన రోజు వేడుకలు
- పాల్గొన్న ఎమ్మెల్యేలు చామకూర మల్లారెడ్డి, మర్రి రాజశేఖర్‌రెడ్డి, బండారి లక్ష్మారెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు
- పలుచోట్ల మొక్కలు నాటింపు
- రోగులకు పండ్లు పంపిణీ



మల్లాపూర్ : డివిజన్‌లో కేక్ కట్ చేస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి తదితరులు

అపర భగీరథుడు కేసీఆర్

- మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

జవహర్‌నగర్, ఫిబ్రవరి 17: పోరాడి సాధించుకున్న తెలంగాణను అనతికాలంలోనే తీర్చిదిద్ది, సాగు, తాగు నీరందించిన ఆపర భగీరథుడు మాజీ సీఎం కేసీఆర్ అని, మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ పుట్టినరోజును పురస్కరించుకొని సోమవారం అంబేద్కర్ ప్రధాన చౌరస్తాలో జవహర్‌నగర్ మాజీ మేయర్ మేకల కావ్య ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్యే మల్లారెడ్డి సమక్షంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు బంధు, రైతు బీమా వంటి పథకాలు తీసుకు వచ్చి రైతు ఆత్మహత్యలు లేని తెలంగాణగా మార్చిన మాజీ సీఎం కేసీఆర్‌ను యావత్ తెలంగాణ ప్రజలు మరువలేరని అన్నారు. మళ్లీ రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే నన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలు అమలు కావడంలేదని, ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చీదరించుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు జిట్టా శ్రీవాణిశ్రీనివాస్‌రెడ్డి, లలితాయాదవ్, సంగీతారాజశేఖర్, బీఆర్ఎస్ కార్పొరేషన్ అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్, భార్గవ్‌రామ్, నాయకులు జిట్టా శ్రీనివాస్‌రెడ్డి, సుధాకర్‌చారి, అహ్మద్‌పాషా, పరశురాం, ఎల్లస్వామి, ఖాశీం, నర్సింహాయాదవ్, మహేందర్‌యాదవ్, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



జవహర్‌నగర్ : అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి, మాజీ మేయర్ కావ్య

కేసీఆర్ ప్రజా సంక్షేమం కోసం తపిస్తున్నారు..

- మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి



అల్వాల్ డివిజన్ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, కార్పొరేటర్లు

మల్కాజిగిరి, ఫిబ్రవరి 17 : తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల సంక్షేమం కోసం తపిస్తున్నారని మల్కాజిగిరి ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదినం సందర్భంగా అల్వాల్ డివిజన్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి,ఎంబీసీ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. మౌలాలిలో ఎమ్మెల్యే కేక్ కట్ చేశారు. అల్వాల్, మల్కాజిగిరిల్లోని ప్రభుత్వ దవఖానాల్లో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు సునీత రాము యాదవ్, శాంతి శ్రీనివాస్‌రెడ్డి, సబితా కిశోర్, మాజీ కార్పొరేటర్ జగదీశ్‌గౌడ్, జేఏసీ అధ్యక్షుడు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్: చిలుకానగర్‌లో మొక్క నాటుతున్న బీఆర్ఎస్ నేత రాగిడి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ తదితరులు

ఉప్పల్ : కేసీఆర్ జన్మదిన వేడుకల్లో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి రాగిడి లక్ష్మారెడ్డి, పాల్గొన్న నాయకులు

చర్లపల్లి : చక్రీపురం చౌరస్తాలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు నేమూరి మహేశ్‌గౌడ్, కనకరాజుగౌడ్, తదితరులు

పీర్జాదిగూడలో కేక్ కట్ చేస్తున్న 3వ డివిజన్ అధ్యక్షుడు కోనేటి వెంకట్

మల్కాజిగిరి : అల్వాల్ ప్రభుత్వ దవఖానలో రోగులకు పండ్లను అందజేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్లాపూర్ : మాజీ సీఎం కేసీఆర్‌కు పూల మొక్కను అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న కరిపె ప్రవీణ్ వంజరి, చిత్రంలో ఎమ్మెల్సీ కవిత

శామీర్‌పేట : జగ్గంగూడ డిసెబుల్ హోమ్‌లో పండ్లు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు



రామంతాపూర్: హెచ్‌పీఎస్ వద్ద కేక్ కట్ చేసున్న మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న నాగేశ్వరరావు తదితరులు

పోచారం : అన్నోజిగూడలో మున్సిపల్ మాజీ చైర్మన్ బి.కొండల్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

ఘట్‌కేసర్ : ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పీర్జాదిగూడ : బీఆర్ఎస్ కార్యాలయం వద్ద కేక్ కట్ చేస్తున్న మాజీ మేయర్ జక్క వెంకట్‌రెడ్డి, కార్పొరేటర్లు డీ. హరిశంకర్‌రెడ్డి తదితరులు

ఉప్పల్ : నాచారంలో కేసీఆర్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్, బీఆర్ఎస్ నాయకులు



మేడ్చల్ కలెక్టరేట్ : నాగారం మానస ఓల్డేజ్‌హోమ్‌లో పండ్లను పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఘట్‌కేసర్ : అంబేద్కర్ చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకుంటున్న టిఆర్ఎస్ నాయకులు, మహిళలు

హెచ్‌బీకాలనీ వార్డు కార్యాలయం వద్ద కేక్ కట్ చేసి తినిపించుకుంటున్న కార్పొరేటర్ ప్రభుదాస్ తదితరులు

శామీర్‌పేట : జగ్గంగూడలో మొక్కలు నాటుతున్న డీసీఎంఎస్ వైస్ చైర్మన్ మధుకర్‌రెడ్డి, డైరెక్టర్లు, బీఆర్ఎస్ నాయకులు

మల్లాపూర్ : మీర్‌పేట హెచ్‌బీ కాలనీ-2లో మొక్క నాటుతున్న కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ శ్రీనివాసరెడ్డి, వంజరి ప్రవీణ్ తదితరులు

రామంతపూర్: విశాల్ మార్ట్ వద్ద కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు

నేరేడ్‌మెట్ : రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

ఆలయాల అభివృద్ధికి కృషి

- మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి

మేడ్చల్ రూరల్ : గౌడవెల్లిలో మల్లికార్జునస్వామిని దర్శించుకున్న మాజీ ఎంపీ సంతోశ్‌కుమార్, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి తదితరులు

మేడ్చల్ కలెక్టరేట్, ఫిబ్రవరి 17: ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తానని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. సోమవారం నాగారం మున్సిపాలిటీ పరిధిలో శ్రీ సిద్ధి వినాయక సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన గణేశ్ విగ్రహ ప్రతిష్ఠ, దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలో శ్రీ అభయ గణపతి భక్తాంజనేయ సహిత శివ మహంకాళి ప్రతిష్ఠాపనోత్సవ కార్యక్రమాల్లో మల్లారెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో నాగారం, దమ్మాయిగూడ మున్సిపాలిటీల మాజీ చైర్మన్లు కౌకుంట్ల చంద్రారెడ్డి, ప్రణీతాశ్రీకాంత్‌గౌడ్, నాయకులు మల్లేష్ యాదవ్, అనంత్‌రెడ్డి, శ్రీధర్, ఆలయ నిర్వహకులు, పాల్గొన్నారు.

మల్లికార్జునస్వామి కల్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

కీసర : మండలకేంద్రంలో సోమవారం నిర్వహించిన శ్రీ మల్లికార్జునస్వామి కల్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని అగ్ని గుండాలు, మల్లికార్జున కేతమ్మ తల్లి కల్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. స్థానిక యాదవ సంఘం నేతలు మల్లారెడ్డికి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.

మల్లికార్జునస్వామిని దర్శించుకున్న మాజీ ఎంపీ సంతోష్‌కుమార్, ఎమ్మెల్యే మల్లారెడ్డి

మేడ్చల్ రూరల్ : గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధి గౌడవెల్లి గ్రామంలో మల్లన్న జాతరను సోమవారం యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మాజీ రాజ్యసభ సభ్యుడు సంతోష్‌కుమార్, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. జాతరలో పాల్గొన్న మల్లారెడ్డి సరదాగా డోలు వాయించి స్థానికులను ఉత్సాహపరిచారు. కార్యక్రమంలో మేడ్చల్ మాజీ ఎంపీపీ పద్మ జగన్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు దయానంద యాదవ్, భాస్కర్‌యాదవ్, శ్రీనివాసరాజు, శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గురుకులంలో సమస్యలను పరిష్కరించండి

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ ఆదేశం

కిష్టాపూర్ గురుకుల బాలికల పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ గౌతమ్

మేడ్చల్, ఫిబ్రవరి 17: కిష్టాపూర్ బాలికల సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల, కళాశాలలో సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ గౌతమ్ అధికారులను ఆదేశించారు. కొత్తగా చేపట్టే పనులు, మరమ్మతులకు అవసరమైన నిధులను మంజూరు చేస్తామన్నారు. మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని కిష్టాపూర్ గురుకుల పాఠశాలను సోమవారం కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ లలిత, జోనల్ అధికారి రజినీ పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, టాయిలెట్లు, విద్యుత్ మరమ్మతులు, కిటికీలకు తెరల ఏర్పాటు, ఫ్లోర్ లీకేజీలను సరి చేసే పనులను చేపట్టాలని సూచించారు. కాగా గురుకుల పాఠశాల, వసతి గృహం నిర్వహణపై నిర్వాహకులపై కొంత అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రహరీ నిర్మాణం, నీరు నిల్వ ఉండకుండా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పనులు చేపట్టాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డిని ఆదేశించారు.అనంతరం 10వ తరగతి గదిలో విద్యార్థులతో మాట్లాడారు. డైనింగ్ హాల్, కిచెన్‌ను పరిశీలించారు. వంటకాలను తనిఖీ చేశారు. కిచెన్ షెడ్లో ఫ్లోరింగ్, గ్రిల్ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట ఈడబ్ల్యూఐడీసీ ఈఈ రాముకుమార్, డిప్యూటీ ఈఈ బుగ్గయ్య, తాసీల్దార్ శైలజ, పీఆర్ ఏఈ తదితరులు ఉన్నారు.

జర్నలిస్టులు సంక్షేమానికి కృషి : ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

కాప్రా, ఫిబ్రవరి 16 : ఉప్పల్ నియోజక వర్గంలో వర్కింగ్ జర్నలిస్టులు, మీడియా మిత్రుల సంక్షేమం కోసం కృషి చేస్తానని ఎమ్మెల్యే రాగిడి లక్ష్మారెడ్డి అన్నారు సోమవారం సైనిక్‌పురి లోని తన నివాసం వద్ద మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా టీయూడబ్ల్యూజే 2025 డైరీని ఎమ్మెల్యే ఆవిష్కరించి మాట్లా డారు. కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర కోశాధికారి మోతే వెంకట్‌రెడ్డి, వెంకట్రాంరెడ్డి, మల్కయ్య, చంద్రమోహన్, శ్రీనివాస్ గౌడ్, అక్బర్, రాములు, విజయ్, శంకర్ ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు

గిరిజన యువకుడి హత్య కేసులో నిందితుల అరెస్ట్

మేడ్చల్, ఫిబ్రవరి 17 : మేడ్చల్‌లో నడి రోడ్డుపై పట్ట పగలు ఆదివారం జరిగిన దారుణ హత్య కేసులో నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. సోమవారం డీసీపీ కోటి రెడ్డి మేడ్చల్ పోలీస్‌స్టేషన్‌లో వివరాలను వెల్లడించారు. మేడ్చల్ ఆర్టీసీ డిపో డ్రైవర్‌గా పనిచేస్తున్న కామారెడ్డి జిల్లా మాచారెడ్డికి మండలం సోమారపుపేట గ్రామానికి చెందిన గుగులోతు గన్యా పెద్ద కుమారుడు ఉమేశ్(24) మద్యానికి బానిసై కుటుంబ సభ్యులపై దాడి చేస్తున్నాడు. విసిగిపోయిన ఉమేశ్ సోదరుడు రాకేశ్(19),తన చిన్నాన్న కొడుకు లక్ష్మణ్(20), బంధువులైన నవీన్(21), నరేశ్(20), సురేశ్(21)తో కలిసి హత్యకు పథకం పన్నారు. ఈ ఐదుగురు ఉమేశ్‌పై దాడి చేశారు. నవీన్, నరేశ్, సురేశ్ ఉమేష్‌ను పట్టుకోగా రాకేశ్, లక్ష్మణ్ పొడిచారు. వారిని విడిపించుకొని రోడ్డుపై పరుగెడుతుండగా వెంబడించిన రాకేశ్, లక్ష్మణ్ మేడ్చల్ బస్ డిపో ఎదుట పట్టుకొని చనిపోయే వరకు కత్తులతో పొడిచారు. మేడ్చల్ పోలీసులు కేసు దర్యాప్తును వేగవంతం చేసి, నిందితులను సోమవారం ఉదయం పట్టుకున్నారు. నిందితులను నుంచి నాలుగు సెల్‌ఫోన్‌లు, రెండు కత్తులు, రెండు బైక్‌లు స్వాధీనం చేసుకున్నామన్నారు. మృతుడు ఉమేశ్‌కు నేర చరిత్ర ఉందని తెలిపారు. కామారెడ్డి జిల్లాలో 14 కేసులు నమోదైనట్లు చెప్పారు. కేసులను గంటల వ్యవధిలోనే ఛేదించిన ఏసీపీ శ్రీనివాస్ రెడ్డి, సీఐ సత్యనారాయణ, డీఐ సుధీర్ కృష్ణ, ఎస్సై మన్మథరావును అభినందించారు.

ఆర్పీపై చర్యలు తీసుకోవాలని డ్వాక్రా మహిళల ఆందోళన

మేడ్చల్, ఫిబ్రవరి 17 : రుణాలు ఇప్పిస్తానని మహిళలను మోసం చేస్తున్న ఆర్పీ లోలాక్షిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ డ్వాక్రా మహిళలు సోమవారం మేడ్చల్ మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా డ్వాక్రా గ్రూపుల సభ్యులు మాట్లాడుతూ.. మహిళా సంఘాలకు రూ.కోటి రుణం ఇప్పిస్తానని, ముందస్తుగా రుణం తీర్చేస్తే కొత్తగా రుణం ఇప్పిస్తానని నమ్మించి రూ.లక్షలాది రూపాయలు తీసుకున్నారని ఆరోపించారు. విచారణ జరిపి, చర్యలు తీసుకోవాలని కోరారు. లోలాక్షితో పాటు ఆమె కుమారుడు క్రాంతికుమార్, బ్యాంకు ఉద్యోగి నరేశ్‌పై చర్యలు తీసుకోవాలని తాసీల్దార్‌కు డ్వాక్రా గ్రూపుల సభ్యులు ఫిర్యాదు చేశారు.

పసిపాపను సంచిలో పెట్టి వదిలి వెళ్లిన మహిళలు

మల్కాజిగిరి ఫిబ్రవరి 17 : గుర్తు తెలియని మహిళలు ఓ పసిపాపను సంచిలో ఉంచి గుర్తుతెలియని ఇంటి వద్ద వదిలి వెళ్లిన సంఘటన అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్స్పెక్టర్ రాహుల్ దేవ్ కథనం ప్రకారం.. వెంకటాపురంలో తెల్లవారుజామున గుర్తుతెలియని ఇద్దరు మహిళలు సంచిలో పాపను తీసుకుని వెళ్తూ ఓ ఇంటి తలుపులు తెరిచి గుట్టుచప్పుడు కాకుండా పాప ఉన్న సంచిని లోపల పెట్టి అక్కడి నుంచి జారుకున్నారు. ఇంటి వద్ద పసిపాప ఉందని స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు పాపను ప్రాథమిక చికిత్స అనంతరం నీలోఫర్ దవాఖానకు తరలించారు. పాప క్షేమంగా ఉన్నట్టు వైద్యులు తెలిపారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రెడీమిక్స్ వాహనం ఢీకొట్టిన ప్రమాదంలో గాయపడిన మరో యువతి మృతి

శామీర్‌పేట, ఫిబ్రవరి 17 : బస్సు కోసం వేయి ఉన్న యువతులను రెడిమిక్స్ వాహనం ఢీకొట్టిన ప్రమాదంలో చికిత్స పొందుతూ మరో యువతి తుదిశ్వాస విడిచింది. బిట్స్ చౌరస్తాలో ఆర్టీసీ బస్సు కోసం అంతాయిపల్లికి చెందిన భవాని, గాయత్రి ఇద్దరూ రిక్వెస్టింగ్ బస్టాప్ వద్ద వేచిఉండగా అతివేగంగా, అజాగ్రత్తగా వస్తున్న రెడీమిక్స్ వాహనం వారిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు యువతులు తీవ్రంగా గాయాలపాలై చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. కాగా భవానీ రెండవ రోజు మృతి చెందగా ఏడు రోజులు మృత్యువుతో పోరాడిన గాయత్రి(24) ఆదివారం అర్ధరాత్రి తుదిశ్వాస విడిచింది. రోడ్డుప్రమాదంలో గాయపడిన ఇద్దరు యువతులు మృతి చెందటంతో అంతాయిపల్లి సోకసంద్రంలో మునిగిపోయింది. శామీర్‌పేట పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మూడుచింతలపల్లి ఎంపీడీవోగా గీతారెడ్డి

శామీర్‌పేట, ఫిబ్రవరి 17 : మూడుచింతలపల్లి మండల నూతన ఎంపీడీవోగా ఎల్. గీతారెడ్డి సోమవా రం బాధ్యతలు చేపట్టారు. అంతకు ముందు ఎంపీడీఓగా వత్సలాదేవి బాధ్యతలు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన విషయం తెలిసిందే. మండల, పంచాయతీ అధికారులు ఎంపీడీవోను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

మేడ్చల్ తాసీల్దార్ బదిలీ

మేడ్చల్, ఫిబ్రవరి 17: మేడ్చల్ మండల తాసీల్దార్ శైలజ సోమవారం బదిలీ అయ్యారు. ఆమెను నాగర్‌కర్నూల్ జిల్లాకు బదిలీ చేస్తూ భూ పరిపాలన శాఖ చీఫ్ కమిషనర్ నవీన్ మిట్టల్ ఉత్తర్వులిచ్చారు.

బండారి కుటుంబసభ్యులను పరామర్శించిన ఎంపీ ఈటల

కాప్రా, ఫిబ్రవరి 17: ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఆయన సోదరుడు బండారి వెంకట్‌రెడ్డి, ఇతర కుటుంబసభ్యులను మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ సోమవారం ఉదయం పరామర్శించారు. బండారి వెంకట్‌రెడ్డి సతీమణి బండారి పద్మ ఇటీవల మృతి చెందిన నేపథ్యంలో ఈటల సైనిక్‌పురి లోని వారి నివాసానికి వెళ్లి బండారి సోదరులను, వారి కుటుంబసభ్యులను ఓదార్చారు. అదేవిధంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా టీయూడబ్ల్యూజే రాష్ట్ర కోశాధికారి మోతె వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రతినిధులు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని, ఆయన సోదరుడు వెంకట్‌రెడ్డిని కలిసి పరామర్శించారు.

మల్లారెడ్డి యూనివర్సిటీలో నూతన విద్యా విధానంపై సదస్సు

సదస్సులో పాల్గొన్న మల్లారెడ్డి బీఎస్‌కే రెడ్డి, అధ్యాపకులు

మేడ్చల్, ఫిబ్రవరి 17 : గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధి మైసమ్మగూడలోని మల్లారెడ్డి యూనివర్సిటీలో రెండు రోజులపాటు నిర్వహించిన జాతీయ సదస్సు సోమవారం ముగిసింది. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నూతన విద్యా విధానం (ఎన్ ఈ పీ) పై నిర్వహించిన సదస్సులో ఎన్ఐటీ రాయిపూర్ ఛాన్సలర్ ఎన్ వీ రమణారావు, హైదరాబాద్ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ బెల్లంకొండ రాజశేఖర్ పాల్గొని మాట్లాడారు. దేశంలో పాఠ్య ప్రణాళికల ప్రామాణీకరణ ఆవశ్యకత ఉందన్నారు. ఐఐటీ హైదరాబాద్ ఛాన్సలర్ బీఎస్ మూర్తి ఎన్ఈపీ-20 విధానం-అమలులో వినూత్న పద్ధతుల గురించి సమగ్రంగా వివరించారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

శామీర్‌పేట, ఫిబ్రవరి 17: గురుకులాల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధికాగుప్తా అన్నారు. శామీర్‌పేట లోని జగద్గిరిగుట్ట సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ, పీజీ కళాశాలను సోమవారం అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ సదుపాయాలను విద్యార్థులు అందిపుచ్చుకోవాలన్నారు. అనంతరం సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కాలేజీలో రికార్డులు, వంటశాల, కంప్యూటర్ గది తనిఖీ చేసి కళాశాలలో అందిస్తున్న సేవలను విద్యార్థులను అడిగి గెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులు చేసిన పరిశోధనలను అదనపు కలెక్టరు పరిశీలించారు. మెనూ చార్ట్, కాలేజీలోని వంట శాల, స్టోర్ రూమ్‌ను పరిశీలించారు. జిల్లా ఎస్సీ వెల్ఫేర్ అధికారి వినోద్ కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ ఇష్రత్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఫ్లెక్సీల తొలగింపు.. నాయకుల ఆగ్రహం

మేడ్చల్ రూరల్, ఫిబ్రవరి 17 : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా మేడ్చల్ మండలం గౌడవెల్లి గ్రామంలో బీఆర్ఎస్ నేతలు ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలను మున్సిపల్ అధికారులు తొలగించారు. గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధిలో ఆదివారం రాత్రి నాలుగు ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. సోమవారం ఉదయమే మున్సిపల్ సిబ్బంది ఫ్లెక్సీలను తొలగించారు. దీంతో బీఆర్ఎస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. గౌడవెల్లి గ్రామంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు ముగించుకుని మాజీ రాజ్యసభ సభ్యుడు సంతోష్‌రావు, ఎమ్మెల్యే మల్లారెడ్డి తిరిగి వెళ్లిన మరుక్షణమే ఫ్లెక్సీని మున్సిపల్ సిబ్బంది తొలగించారు. వెంటనే బీఆర్ఎస్ మేడ్చల్ మండలాధ్యక్షుడు దయానంద్‌యాదవ్, మున్సిపల్ అధ్యక్షుడు భాస్కర్ యాదవ్ జోక్యం చేసుకుని అధికారులతో మాట్లాడారు. అధికారులు కాంగ్రెస్ నాయకులకు తొత్తులుగా మారి పనిచేస్తున్నారని, కావాలని బీఆర్ఎస్ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగించడం ఎంతవరకు సమంజసమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇతర పార్టీల ఫ్లెక్సీలను కూడా తీసివేయాలని డిమాండ్ చేశారు.

PUBLIC NOTICE

The general public are hereby informed that Mr. Arvind Joshi S/o. Haribhau Joshi is proposing to purchase the below mentioned property by availing a loan facility from my client M/s. Axis Finance Ltd. having its office at Jubilee Hills, Hyderabad from Mrs. Komireddy Saraswathi W/o. K. Srinivas Reddy rep. by his GPA holder Mrs. Komireddy Karuna W/o. Rapole Satya Reddy, who acquired the said property under a Registered sale deed Nos. 11553/2022 & 2550/2014. If anybody has any claim, right, title, interest or objections whatsoever in respect of the above property may contact the undersigned in the below mentioned address with all relevant documents within 7 days from the date of publication of this notice. In case, no objections are received, my client will proceed further and accept the mortgage. The claims thereafter if any shall not be entertained.

SCHEDULE OF PROPERTY

All that the Plot Nos. 40 & 41, in survey Nos. 31 & 32, total admeasuring 611.0 Sq. yards or 510.79 Sq. meters (i.e. Plot No. 40, area 319.0 Sq. yards & Plot No. 41 admeasuring 292.0 Sq. yards) situated at Chilkanagar, Uppal Kalan Village, Uppal Mandal, under GHMC Uppal Circle, Medchal-Malkajgiri District and bounded by: North: Plot Nos. 39 & 47, South: Plot No. 42, East: Neighbours land, West: 30' wide road.

Sd/- **K. RAJA GOPAL REDDY**
& Associate Advocates.
Flat No. 105, Sai Swaroop Apartments, Lane beside to Hotel Central Park Hyderaguda, Hyderabad -29.
Ph: 040-23210728, 9866313940